ప్రజాజ్యోతి
నిజామాబాద్ కామారెడ్డి
గురువారం । 17 । జూలై । 2025 పేజీలు 4



లబ్ధిదారులకు ఉచిత ఇసుక 2



# నాడీ వ్యవస్థపై కల్తీ ప్రభావం

**పట్టించుకోని ఫుడ్ ఇన్స్పెక్టర్**

**తనిఖీలు లేవి?**

**సిబ్బంది తీరుపై రేకెత్తుతున్న అనుమానాలు?**

**మూడు పువ్వులు ఆరు కాయలన్నట్లుగా కల్తీ వ్యాపారం**

**జిల్లా పాలన అధికారి తగిన చర్యలు తీసుకోవాలని ప్రజల విజ్ఞప్తి**

కామారెడ్డి ప్రతినిధి జూలై 16 (ప్రజా జ్యోతి) కామారెడ్డి జిల్లా కేంద్రంలో విచ్చలవిడిగా కల్తీ ఆయిల్ అమ్ముతున్నారని.. ఆరోపణలు వస్తున్నాయి. కానీ అధికారులు తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. ఇప్పటికే ఈ విషయమై వరుస కథనాలను ప్రజాజ్యోతి ప్రచురించింది. అయినా యంత్రాంగంలో కదిలిక రాకపోవడం శోచనీయం. విషయానికొస్తే.. జిల్లా కేంద్రంలో కల్తీ ఆయిల్ విక్రయాల వల్ల ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లుతోందని డాక్టర్లు సూచిస్తున్నారు. నాడీ వ్యవస్థ దెబ్బ తినడం, మతిమరుపు మందగించడం, పెరాలసిస్ రావడం, నరాల బలహీనత శరీరానికి అస్వస్థత కలిగే రకరకాల వ్యాధులు సంక్రమిస్తున్నాయని చెబుతున్నారు. అయితే స్వచ్ఛమైన ఆయిల్ వల్ల కలిగే ప్రభావం మానవ శరీరానికి కలిగే ప్రమాదం చాలా తక్కువ. అక్రమార్కులపై చర్యలు తీసుకోకపోవడంపై ఫుడ్‌సేఫ్టీ సిబ్బంది శైలి.. పలు అనుమానాలకు తావిస్తోంది. వారి వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలు అన్నట్లుగా సాగుతోంది.. ఇప్పటికైనా జిల్లా పాలనాధికారి స్పందించాలని వెంటనే తగిన చర్యలు ప్రజలు, పలువురు విశ్లేషకులు కోరుతున్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పై సమీక్ష



**బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి జులై 16.** బాన్సువాడ శివారులో గల ఎస్ ఎం బి ఫంక్షన్ హాల్లో బాన్సువాడ మున్సిపాలిటీ బాన్సువాడ రూరల్ మండలం బీర్కూర్ నసరుల్లబాద్,మండలాల ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణంపై సంబంధిత అధికారులు, ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులతో సమీక్ష సమావేశం నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి , రాష్ట్ర ఆగ్రోస్ ఛైర్మెన్ కాసుల బాలరాజు బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి పాల్గొన్న బీర్కూర్ మార్కెట్ కమిటీ అధ్యక్షులు దుర్గం శ్యామల బాన్సువాడ మున్సిపాలిటీ బాన్సువాడ రూరల్ మండలం బిర్కూర్ నసరుల్లాబాద్ మండలాల ప్రజాప్రతినిధులు, నాయకులు,ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు. పాల్గొన్నారు



## మర్యాదపూర్వకంగా కలిసిన మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్

**కామారెడ్డి ప్రతినిధి జూలై 16.** ప్రజాజ్యోతి కామారెడ్డి జిల్లా మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ బి వాలియా కలెక్టరేట్ కార్యాలయంలోని కలెక్టర్ కు మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు.డాక్టర్ బి వాలియా సికింద్రాబాద్ గాంధీ హాస్పిటల్ లో ప్రొఫెసర్ ఆర్థోపెడిక్ గా పనిచేసి ప్రమోషన్పై కామారెడ్డి జిల్లా మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ గా బాధ్యతలు చేపట్టారు.



## భద్రతపై మరింత ఫోకస్

**బిక్నూర్ జులై 16.(ప్రజా జ్యోతి)** కామారెడ్డి జిల్లాలోని బికనూర్ సర్కిల్ పరిధిలోని దోమకొండ ,బేబీపేట, రాజంపేట, భిక్కనూర్ మండలాలకు చెందిన అన్ని బ్యాంకుల మేనేజర్లతో స్థానిక పోలీస్ స్టేషన్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు .ఏటీఎంల వద్ద భద్రతపై మరింత ఫోకస్ పెంచాలని బ్యాంకు భవనాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని,కామారెడ్డి జిల్లా అడిషనల్ ఎస్పీ బొక్క చైతన్య రెడ్డి మేనేజర్లను ఆదేశించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ దొంగతనాలు జరగకుండా ఉండేందుకు ముందుగా బ్యాంకు భవనాల ముందు ,వెనక ఇరుపక్కల సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించాలని సూచించారు అలర్ట్ అలారం అన్ని బ్యాంకుల్లో సక్రమంగా పనిచేస్తుందా లేదా ?అని వివరాలను మేనేజలను అడిగి తెలుసుకున్నారు.ప్రజా భద్రత చట్టం కింద బ్యాంకు అధికారులకు నోటీసులు జారీ చేసి తక్షణమే సీసీ కెమెరాలను అమర్చే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.



# లబ్ధిదారులకు ఉచిత ఇసుక

### జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్



**కామారెడ్డి ప్రతినిధి జూలై 16. ప్రజాజ్యోతి.** ఇందిరమ్మ గృహాల నిర్మాణానికి లబ్ధిదారులకు ఇసుక అవసరం పడినప్పుడు పంచాయతీ సెక్రెటరీ కీ దరఖాస్తు సమర్పించిన లబ్ధిదారులకు ఇసుక ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ బుధవారం సబ్ కలెక్టర్, ఆర్డీఓ లు, తాసిల్దార్స్, ఎంపీడీవోస్ తో టెలికాన్ఫరెన్స్ నిర్వహించడం జరిగింది. ఈ టెలికాన్ఫరెన్స్ లో ప్రత్యేకంగా ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన ఇసుక రవాణా గురించి ఎంపీడీవోలకు, పంచాయతీ సెక్రెటరీలకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఇందిరమ్మ లబ్ధిదారులకు ఇసుక ఉచితంగా ఇవ్వబడుతుంది ,రవాణా ఏర్పాటు లబ్ధిదారులే చేసుకోవాలి అని అన్నారు. అంతేకాక ఇసుక లభ్యత లేనట్లయితే పక్క మండల నుంచి ఇసుకను పొందవచ్చు అని పేర్కొన్నారు. అదేవిధంగా ఇందిరమ్మ ఇళ్లకు మొరం అవసరమైన వారు పంచాయతీ కార్యదర్శి సిఫారసుతో ట్రాక్టర్కు 300 చొప్పున టిప్పర్ కు 1200 చొప్పున డిడి రూపంలో చెల్లించి మొరం అనుమతి పొందవచ్చు అని అన్నారు. ఇట్టి ఇసుక రవాణాపై క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేయాలని ఆర్డీవోలు, ఏడి మైన్స్ కు ఆదేశాలుఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ విక్టర్, సబ్ కలెక్టర్ బాన్స్ వాడ కిరణ్మయి, పి.డి హౌసింగ్ విజయ పాల్ రెడ్డి ,తదితరులు అధికారులు పాల్గొన్నారు.

## కార్యదర్శుల సమావేశం




**బీబీపెట్ మండల్ ప్రజా జ్యోతి జూలై 16** బీబీపేట మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శుల తో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ సమావేశంలో ఇందిరమ్మ ఇళ్లకు సరిపడ ఇసుక ఉచితంగా సరఫరా చేయాలని రవాణ ఖర్చులు లబ్ధిదారులు చూసుకోవాలని మరియు మోరం సరఫరాకు ఒక ట్రాక్టర్ కు 300 చొప్పున మరియు ఒక ట్రిప్పర్ కు1200 చెప్పన డిడి రూపంలో తీసుకొని అనుమతి ఇవ్వాలని తీర్మానించారు. మరియు నిర్మాణ మెటీరియల్, ప్రధానమంత్రి ఆవాస్ యోజన యాప్, శానిటిషను, క్లోరినేషన్, ఉపాధి హామీ పనులు మరియు ఇతర అభివృద్ధి కార్యక్రమాలు గురించి చర్చించారు. ఇట్టి కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి పూర్ణచంద్ర ఉదయ్ కుమార్, ఎం పీ ఓ అబ్బా గౌడ్, తహసిల్దార్ గంగాసాగర్ అందరు ప్రజా సెక్రటరీలు ఈ పంచాయతీ ఆపరేటర్లు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్టీఏ చెక్ పోస్ట్ పై ఏసీబీ దాడులు

**కామారెడ్డి ప్రతినిధి జూలై 16.** ప్రజాజ్యోతి కామారెడ్డి జిల్లాలోని ఆర్టిఏ చెక్ పోస్ట్ పై ఏసీబీ అధికారుల దాడులు జరగగా.బుధవారం ఉదయం ఏసీబీ అధికారులు కామారెడ్డి జిల్లా బిక్కనూరు మండలం జంగంపల్లి శివారులో ఉన్న ఆర్టిఏ చెక్ పోస్టుపై ఏసీబీ అధికారులు దాడులు ప్రారంభించారు. ఒకవైపు ఏసీబీ అధికారులు తనిఖీలు కొనసాగుతుండగా లారీలు ఆపి డ్రైవర్ లు చెక్పోస్ట్ వద్దకు వచ్చి యధావిధిగా మామూలు ఇవ్వడం ఏసీబీ అధికారుల కంటపడ్డాయి. ఒక వాహనానికి 500 చొప్పున మామూలుగా ఏసీబీ అధికారులు నివ్వెర పోయేలా చేశాయి. ఒకవైపు ఏసీబీ దాడులు కొనసాగుతున్న విషయం దూర ప్రాంతాల నుంచి వచ్చే లారీ డ్రైవర్లకు తెలియక మామూలు ఇచ్చే వారు వాహనాలను ఆపి వాహనానికి 500 చొప్పున ఇవ్వడం చూస్తుంటే ప్రతిరోజు జంగంపల్లి ఆర్టిఏ చెక్ పోస్ట్ వద్ద ఏ స్థాయిలో మామూలు వసూలు చేస్తున్నారో అర్థం చేసుకోవచ్చు. కామారెడ్డి జిల్లా తో పాటు నల్గొండతో పాటు పలు జిల్లాల్లో ఏసీబీ అధికారులు దాడులు నిర్వహిస్తున్నట్లు సమాచారం.




## నేర నియంత్రణకు సీసీ కెమెరాలు

### సీఐ సంపత్ కుమార్




**రాజంపేట జూలై 16 (ప్రజా జ్యోతి)** రాజంపేట మండలంలో నేరాల నివారణకు మరింత కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టినట్లు బిక్కనూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సంపత్ కుమార్ తెలిపారు. ప్రతి గ్రామానికి ఒక పోలీస్ అధికారిని నియమించామని, సీసీ కెమెరాల ఏర్పాటుతో నిఘాను మరింత బలోపేతం చేస్తున్నామని ఆయన వెల్లడించారు. సీసీ కెమెరా వంద మంది పోలీసులంత పని చేస్తుందని చెప్పిన సీఐ సంపత్ కుమార్, గ్రామస్తులు పూర్తి సహకారం అందించాలి. ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలి, అని విజ్ఞప్తి చేశారు. దొంగతనాల నివారణకు గట్టి భద్రతా ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. ఏ సమస్య వచ్చినా ప్రజలు భయపడకుండా పోలీసులను సంప్రదించాలని, అవసరమైన సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. వివాహాలు, వేడుకలు, ఇతర ప్రజాసమాగమాల సందర్భాల్లో కూడా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి చోరీలు, అవాంఛనీయ ఘటనలు నివారించగలమని సూచించారు. ఈ కార్యక్రమాల కోసం సీ ఐ సంపత్ కుమార్ ముందే సమాచారం ఇచ్చి పోలీస్ సెట్ అప్ (వెడ్డింగ్ %ు% ఈవెంట్ సెక్యూరిటీ) వినియోగించుకోవచ్చని తెలిపారు.

## 108 అంబులెన్స్ లో ప్రసవం

**నిజాంసాగర్ ప్రజా జ్యోతి జూలై 16** నిజాంసాగర్ మండల కేంద్రానికి చెందిన గర్భిణి లక్ష్మి పురిటి నొప్పులతో బాధపడుతూ బుధవారం నిజాంసాగర్ ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లారు. అక్కడి వైద్యులు బాన్సువాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాలని సూచించడంతో 108 అంబులెన్స్ లో తరలిస్తుండగా మార్గమధ్యలో పురిటి నొప్పులు ఎక్కువ అవడంతో గర్భిణీకి అంబులెన్స్ సిబ్బంది డెలివరీ చేశారు. పండంటి మగ బిడ్డ జన్మించాడు. అనంతరం బాన్సువాడ ఆసుపత్రికి తరలించారు. తల్లి బిడ్డ క్షేమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. ఈ సందర్భంగా ఈఎంటి అరవింద్, పైలెట్ వెంకట్ లను బాధిత కుటుంబ సభ్యులు, గ్రామస్తులు అభినందించారు.



# వివాహేతర సంబంధమే దారుణ హత్యకు కారణం



**ప్రజా జ్యోతి జుక్కల్ ప్రతినిది జులై 16** వివాహేతర సంబంధామే హత్యకు కారణమని బిచ్కుంద ఎస్సై మోహన్ రెడ్డితెలిపారు.ఎస్సై మోహన్ రెడ్డి తెలిపిన వివరాలు..అడికేవారి రమేష్ తండ్రి మల్లేష్ 40 సంవత్సరాలు, కులం లింగాయత్, వృత్తి వ్యవసాయం, నివాసం బిచ్కుంద వాసి, గత పది సంవత్సరాల క్రితం మహాదేవితో వివాహం జరిగింది.వారికి ఇద్దరు సంతానం గత ఒ క సంవత్సరం నుండి భార్యాభర్తల మధ్య గొడవతో మహాదేవి తన పుట్టింటికి వెళ్ళిపోయింది. అప్పటి నుండి రమేష్ మారేడు గుడి దగ్గర ఉన్న పటేల్ మారుతి ఇంటిలో కిరాయికి ఉంటున్నాడు.బుదవారం ఉదయం 6 గంటలకు పెద్ద దేవాడ గ్రామానికి చెందిన కాశీనాథ్ హైదరాబాద్ నుండి వచ్చి రమేష్ వద్దకు వెళ్లి ఉదయం 6 గంటలకు రమేష్ ఇంటి నుండి బయటకు రాగానే కాశీనాథ్ తన చేతిలో ఉన్న కత్తితో రమేష్ తల పైన వీపులో నరికినాడు. రమేష్ అక్కడికక్కడే కుప్పకూలి చనిపోయి నట్లు ఇంటి ఓనర్ పటేల్ మారుతి, మృతుడి తల్లి అరికవారి గంగమ్మకు తెలియజేయగా గంగమ్మ వచ్చి సంఘటన స్థలం వద్దకు చూడగా తన కొడుకు రక్తం మడుగులో చనిపోయి ఉన్నాడు. తన కొడుకు చావుకి కారణం కాశీనాథ్ అని తెలిపింది.కాశీనాథ్ భార్య శ్యామలకు మరియు రమేష్ కి అక్రమ సంబంధం ఉన్నదని కారణంతోనే కాశీనాథ్ తన కొడుకుని చంపినాడని గంగమని ఫిర్యాదుగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# మహిళా శక్తి సంబరాలకు పోచారం



**బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి జూలై 16.** బాన్సువాడ పట్టణ శివారులోని ఎస్ ఎం బి ఫంక్షన్ హాల్ లో బాన్సువాడ నియోజకవర్గ ఇందిరా మహిళా శక్తి సంబరాలకు ముఖ్య అతిథిగా హాజరైనా శాసనసభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి , రాష్ట్ర అగ్రోస్ ఛైర్మన్ కాసుల బాలరాజు , సబ్ కలెక్టర్ కిరణ్మయి ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ శ్రీ సురేందర్ , బీర్కుర్ మార్కెట్ కమిటీ చైర్మన్ దుర్గం శ్యామల , వర్ని మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీ సురేష్ బాబా, అధికారాలు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.



# అభివృద్ధి కమిటీ చైర్మన్ గా కొమిరే గంగాధర్

**ధర్పల్లి, జులై 16 (ప్రజా జ్యోతి)** ధర్పల్లి గ్రామ అభివృద్ధి కమిటీ పాలకవర్గ కాల పరిమితి ముగియడంతో నూతన పాలకవర్గాన్ని ఎన్నుకున్నారు. గ్రామంలోని ఆయా కుల సంఘాల పెద్దలు బుధవారం సమావేశమయ్యారు. ముందుగా గత పాలకవర్గం హయాంలో చేసిన ఆదాయవ్యయాలకు సంబంధించిన లెక్కలు పరిశీలించారు. అనంతరం నూతన కార్యవర్గం ఎన్నికలు నిర్వహించారు.%జుఎ% చైర్మన్గా కొమిర గంగాధర్,ఉపాధ్యక్షుడిగా బాలు, ప్రధాన కార్యదర్శి దేవతి మహేష్, కోశాధికారి గడ్డం రమేష్ సలహాదారులను,కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా %జుఎ% నూతన చైర్మన్ గంగాధర్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు, గ్రామస్తుల సహకారంతో గ్రామ అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలోసహాయ కార్యదర్శులు, కావేటి కిషన్, దువ్వ భూమేష్, బాన్సువాడ గంగాధర్, యాకూబ్ షేక్, సంబెటి గంగాధర్, కార్యవర్గ సభ్యులు, వెంకట్ రాజ్ తాడిచెట్ల, పడాల శ్రీనివాస్,పాలెపు గణేష్, ఎజ్జ బలరాం, పాల్ది గంగదాస్, గారేపల్లి నర్సా గౌడ్, జర్నీ బాబయ్య, బొక్కల గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.



# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

ఎంపీడీవో గంగాధర్

**నిజాంసాగర్ ప్రజా జ్యోతి జూలై 16** గ్రామంలోని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ఎంపీడీవో గంగాధర్ పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. నిజాంసాగర్ మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం గ్రామ పంచాయతీ కార్యదర్శిలకు, ఉపాధి సిబ్బందితో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. వన మహోత్సవం, ఫిట్టింగ్ ప్లాంటింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. వర్షాకాలం కావడంతో గ్రామాలలో మురికినీటి నిలువలను, పారిశుద్ధ్యం ప్రత్యేక చర్యలు చేపట్టి, సీజనల్ వ్యాధుల వ్యాప్తికి కారణమవుతున్న దోమలను గ్రామాలలో వ్యాపించకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ గంగా ప్రసాద్, ఏపిఎం, పంచాయతీ కార్యదర్శిలు, టిఏలు, ఎఫ్ఏలు, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.



# బీసీలపై మాట్లాడే నైతిక విలువ బిఆర్ఎస్ కు లేదు

జిల్లా పరిషత్ మాజీ ఫ్లోర్ లీడర్ నా రెడ్డి మోహన్ రెడ్డి

**రామారెడ్డి జూలై 16( ప్రజా జ్యోతి)** బీసీలపై మాట్లాడే నైతిక విలువ బిఆర్ఎస్ నాయకులకు లేదని జిల్లా పరిషత్ మాజీ ఫ్లోర్ లీడర్ నా రెడ్డి మోహన్ రెడ్డి పత్రిక ప్రకటనలో తెలిపారు. బిఆర్ఎస్ బీసీలకు ఏం చేసిందో చెప్పిన తర్వాత బిసి వర్గం పై మాట్లాడాలని, కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు చేస్తున్న 42% రిజర్వేషన్ తో పాటు, ప్రభుత్వంలో వారికి న్యాయ బద్ధమైన పదవులను కాంగ్రెస్ ప్రభుత్వం అందించడం వారికి మింగుడు పడటం లేదని, బీసీలపై బిఆర్ఎస్ మొసలి కన్నీరు కార్చడం మానుకోవాలని సూచించారు.గత ఎన్నికల్లో అత్యధికంగా ఉన్న బీసీలు మీకు ఇచ్చిన తీర్పు సరిపోవటం లేదా అని ప్రశ్నించారు. తెలంగాణలోని బీసీల పట్ల మాట్లాడే హక్కు, టిఆర్ఎస్ ను బిఆర్ఎస్ గా మార్చిన అప్పుడే కోల్పోయారని పేర్కొన్నారు. ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే సురేందర్ ను బీసీ కోటలో ఎమ్మెల్యేలు చేసిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అది మరిచి, మతిస్థిమితం పోయినవాడిలా మాట్లాడడం సిగ్గుచేటని పేర్కొన్నారు.ఇకనైనా, ప్రభుత్వానికి సూచనలు ఇస్తూ,తెలంగాణ అభివృద్ధిలో పాలు పంచుకోవాలని సూచించారు.

# చేపల వేటకు వెళ్లి మృతి



**బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి జూలై 16.** కేసు నమోదు చేసిన పోలీసులు దేవాల్లా సాయిలు తండ్రి ఎల్లయ్య వయసు 50 సంవత్సరాలు కులం వడ్డెర వృత్తి మేస్త్రి పని నివాసం దాల్మాల్గుట్ట బాన్సువాడ మేస్త్రి పనులు చేసుకుంటూ అప్పుడప్పుడు చేపలు పట్టుకుంటూ జీవించేవాడు నిన్న సాయంత్రం ఐదున్నర గంటలకు సమయంలో చేపలు పట్టడం గురించి తాడుకోలు గ్రామ శివారులో గల చెరువు వద్దకు వెళ్లి చేపలు పడుతుండగా ప్రమాదవశాత్తును నీళ్లలో మునిగి ఈత రాక చనిపోయినాడు. మృతుని అక్క దేవల్ల బషవ్వ భర్త శివయ్య నివాసం దాల్మాల్గుట్ట దరఖాస్తు పై కేసు నమోదు.

# మాతృశ్రీ హాస్పిటల్ లో అరుదైన సర్జరీ



**కామారెడ్డి ప్రతినిధి జూలై 16 (ప్రజా జ్యోతి)** కామారెడ్డిలోని మాతృశ్రీ హాస్పిటల్ లో అరుదైన సర్జరీ జరిగింది. కృష్ణజీవాడి కి చెందిన (65) దత్తుభాయి గత కొంత కాలంగా తీవ్రమైన కడుపునొప్పితో భాదపడుతూ మాతృశ్రీ హాస్పిటల్ కి రావడం జరిగింది.డాక్టర్ శ్రావణిక రెడ్డి పేషంట్ ను పరీక్షించి స్కానింగ్ చేయడంతో పిత్తాశయం (గాల్ బ్లాడర్) లో రాళ్ళు ఉన్నాయని నిర్ధారించి డాక్టర్ నాగేశ్వర్ రావు ల్యాప్రోస్కోపిక్ సర్జన్ ఆధ్వర్యంలో సర్జరీ చేయగా ఒకటి కాదు రెండు కాదు ఏకంగా 300 పై చిలుకు రాళ్లను తొలగించడం అరుదైన చికిత్స చేయడం జరిగిందని తెలిపారు.

# రాహుల్ గాంధీకి ఐడిజెఎన్ కృతజ్ఞతలు



**నిజామాబాద్, ప్రజాజ్యోతి, జులై 16 :** బుద్ధవనం ప్రత్యేక అధికారి, సెంటర్ ఫర్ దళిత స్టడీస్ (సిడిఎస్) ఛైర్మెన్ మల్లేపల్లి లక్ష్మయ్యకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి ఇంటర్నేషనల్ దళిత జర్నలిస్టు నెట్ వర్క్ (ఐడిజెఎన్) తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ ఎం. జనార్ధన్, కో – కన్వీనర్ ఎడ్ల సంజీవ్ లు కృతజ్ఞతలు తెలిపారు. జాతీయ రాజకీయాల్లో నిత్యం బిజీగా రాహుల్ గాంధీ ప్రత్యేకంగా గుర్తు పెట్టుకొని దళిత ఉద్యమ నేత, రచయిత, జర్నలిస్టు అయిన మల్లేపల్లి లక్ష్మయ్యకు జన్మదిన శుభాకాంక్షలు తెలపడం విశేషం అన్నారు. దేశంలో దళిత సమస్యలపై పని చేయడమే కాకుండా ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ పై ప్రత్యేకంగా కృషి చేసిన లక్ష్మయ్య, ప్రతి పక్షనేత రాహుల్ గాంధీకి విన్నవించి పార్లమెంట్ లో చర్చకు తీసుకు వచ్చారు. ఇలా ఇద్దరి మధ్య సఖ్యత ఉంది. ప్రత్యేకంగా మల్లేపల్లి లక్ష్మయ్యకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన రాహుల్ గాంధీకి ఐ డి జె ఎన్ రాష్ట్ర కమిటీ కృతజ్ఞతలు తెలిపింది.

## ఇంజనీరింగ్ ఉచిత అడ్మిషన్



**రామారెడ్డి జూలై 16 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండలం రంగంపేట గ్రామానికి చెందిన ఠాకూర్ హరిప్రియ ఇంజనీరింగ్ రెండవ సంవత్సరంలో 456 వ రాష్ట్ర ర్యాంకుతో కేశవ్ మెమోరియల్ కాలేజ్ నారాయణగూడ హైదరాబాదు కళాశాల లో ఫీజు ఒక లక్ష మూడు వేల రూపాయలు కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహాయంతో 100 రూపాయల తో హరిత నిధి ద్వారా మూడు సంవత్సరాలు ఇంజనీరింగ్ లో అడ్మిషన్ ఉచితంగా లభించింది రేవంత్ రెడ్డి కి కాంగ్రెస్ ప్రభుత్వానికి కుటుంబ సభ్యులుగా ఠాగూర్ సురేందర్ సింగ్, ఠాకూర్ జ్యోతి ధన్యవాదాలు తెలిపారు.

## రాచకొండ విగ్నేష్‌కు గోల్డ్ మెడల్ ప్రదానం



**డిచ్‌పల్లి ప్రజాజ్యోతి జూలై 16:** తెలంగాణ వర్సిటీ రెండో స్నాతకోత్సవంలో ఇంటిగ్రేటెడ్ ఎంఎ అప్లయ్ ఎకనామిక్స్ (2016 –2021) సంవత్సరానికి రాచకొండ విగ్నేష్ ఎస్ఎఫ్ఐ నిజామాబాద్ జిల్లా కార్యదర్శి రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా గోల్డ్ మెడల్ అందుకోవడం జరిగింది. ఉద్యమాలలోనే కాదు చదువులో ముందుండవారే ఎస్ఎఫ్ఐ విద్యార్థులను ప్రొఫెసర్లు అభినందించారు. కాన్వకేషన్ డే స్ఫూర్తితో కార్ల్ మార్క్స్ ఎంగిల్స్ నిర్దేశించిన సోషలిజం వైపుగా సమాజాన్ని మేల్కొల్పడానికి కృషి చేస్తాను.

## బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగితే చర్యలు

### ఎస్సై భార్గవ్ గౌడ్

**నాగిరెడ్డిపేట్,జులై16(ప్రజాజ్యోతి)** బహిరంగ ప్రదేశాల్లో మద్యపానం చేసే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని నాగిరెడ్డిపేట్ ఎస్సై భార్గవ్ గౌడ్ తెలిపారు.ఈ సందర్బంగా మంగళవారం అర్ధరాత్రి 12 గంటల సమయంలో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా బొల్లారం,కన్నా రెడ్డి, గ్రామాలలోని కొందరు గుంపుగా కలిసి బహిరంగ ప్రదేశంలో మద్యం సేవిస్తుండగా పట్టుకున్నట్లు ఎస్సై తెలిపారు.ఎవరైనా బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే కేసులు నమోదు చేసి అరెస్టు చేస్తామని నిబంధనలను ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.అనంతరం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వనమహోత్సవంలో భాగంగా మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గోపాల్ పేట్ ప్రనోపాధ్యాయులు వెంకట్ రాంరెడ్డి తో కలిసి మొక్కలను నాటి విద్యార్థులకు డ్రగ్స్ పోక్సో చట్టాలపై అవాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## డ్రంక్ అండ్ డ్రైవ్ లో ఇద్దరికీ జైలు శిక్ష

**రెంజల్, జులై 16(ప్రజాజ్యోతి ):** రెంజల్ మండలం కందకుర్తి గ్రామ శివారులో వాహనాలను తనిఖీ చేస్తున్న సమయంలో ఇద్దరి వ్యక్తులకు డ్రంక్ అండ్ డ్రైవ్ లో భాగంగా జైలు శిక్ష విధించినట్లు ఎస్సై కే చంద్రమోహన్ తెలిపారు. వివరాల్లోకి వెళితే నీల గ్రామానికి చెందిన ఒకరు రెంజల్ గ్రామానికి చెందిన ఇంకొకరు మద్యం తాగి వాహనాలు నడుపుతున్న తరుణంలో ఎస్సై చంద్ర మోహన్ డ్రంకెన్ డ్రైవ్ లో భాగంగా వారిని అదుపులోకి తీసుకొని కోర్టులో హాజరు పరిచగా సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ శేష తల్ప సాయి వారికి రెండు రోజుల జైలు శిక్ష విధించినట్లు తెలిపారు.



## మోత్కూరు శ్రావణి బంగారం

ఏర్గట్ల జులై 16: (ప్రజాజ్యోతి) తెలంగాణ విశ్వవిద్యాలయం జరిగిన రెండవ స్నాతకోత్సవం లో తెలుగు యం.ఏ (పి జీ) విభాగం లో 2014బి2016 గాను రాష్ట్ర గవర్నర్ జిస్ను దేవ్ వర్మ చేతుల మీదుగా ఏర్గట్ల మండలానికి చెందిన మోత్కూరు శ్రావణి విజయ్ గౌడ్ గుమ్మిర్యాల్ నాగేంద్ర నగర్ స్కూల్ అసిస్టెన్నె గోల్డ్ మెడల్ అందుకోవడం జరిగింది.ఈ సందర్భంగా చరవాణిలో ప్రజా జ్యోతి సంభాషించగా ఆమె మాట్లాడుతూ... కృషి పట్టుదల ఆత్మ విశ్వాసం ఉంటె ఏదైనా సాధించ వచ్చాని కుటుంబ సభ్యుల ప్రోత్సాహం, భర్త సహకారం ఉండటం వల్ల నేను గోల్డ్ మెడల్ సాధించగలిగాను.అని మోత్కూరు శ్రావణి విజయ్ గౌడ్ తెలిపారు.



## బోధన్ ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక

**బోధన్ జూలై 16 (ప్రజాజ్యోతి)** బోధన్ ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా నూతన కార్యవర్గం ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి బలరాం రాజు వెల్లడించారు. బుధవారం పట్టణంలోని లయన్స్ కంటి ఆసుపత్రి ఆవరణలో మాజీ అధ్యక్షులు రవి, గంగులు అధ్యక్షతన ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా సభ్యులు సమావేశం ఏర్పాటు చేసి ఎన్నికలు నిర్వహించారు. ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా అధ్యక్షులుగా శ్రీనివాస్, కార్యదర్శిగా కృష్ణ, కోశాధికారిగా మహమ్మద్ అహ్మద్, ఉపాధ్యక్షులుగా లక్ష్మణ్, రాజేష్, సహాయ కార్యదర్శులుగా కారం స్వామి, సాయిలు, సభ్యులుగా గోపి, అనిల్, రాజశేజర్, సంగమేశ్వర్, మల్లేష్, అబ్బయ్య గౌరవ అధ్యక్షులు రవి, ముఖ్య సలహా దారులుగా గంగులు, బలరామరాజులను ఎన్నుకున్నారు.